నేటి దినపత్రిక
# సూర్య
మంగళవారం
23 జనవరి
2024
పేజీలు 8
పల్నాడు జిల్లా

## రాంలల్లా దర్శనంతో...
# పులకించిన భారతావని

- ఆవిష్కృతమైన అపూర్వ ఘట్టం
- 500 ఏళ్ల హిందువుల కల సాకారం
- వైభవంగా జరిగిన 'రామ్‌లల్లా' ప్రాణ ప్రతిష్ఠ
- తొలి దర్శనం చేసుకున్న ప్రధాని మోడి
- రామనామ జపంతో మార్మోగిన భారతావని
- జిల్లా వ్యాప్తంగా రామనామ జపం పందిర్లు

**నేటి దిన పత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా**

అపూర్వఘట్టం ఆవిష్కృతమైంది. భారతావని పులకించిపోయింది. సుమారు 5 వందల ఏళ్ళ నాటి హిందువులకల సాకారమైంది. రామజన్మభూమిలో నూతనంగా నిర్మించిన మందిరంలో బాలరాముడు కొలువుదీరాడు. భారత ప్రధాని నరేంద్రమోడి చేతుల మీదుగా అభిజిత్ లగ్న ముహూర్తాన కరెక్టుగా మధాహ్నం 12.29 నిముషాల 8 సెకండ్లకు 'రామ్‌లల్లా' ప్రాణ ప్రతిష్ట క్రతువు వైభవంగా నిర్వహించారు. భారత ప్రధాని నేరేంద్రమోడి రామ్‌లల్లాను తొలి దర్శనం చేసుకున్నారు. స్వర్ణాభరణాలతో ఆ దేవదేవుడు భక్తులకు దర్శనం ఇవ్వగానే శ్రీరాం.. శ్రీరాం.. అంటూ నామ జపంతో భారతావని ఒక్కసారిగా పులకించి పోయింది. కుల

మిగతా 3వ పేజీలో







## ఇది ఓటర్ల తుది
# జాబితా కాదు

- చివరి నామినేషన్ దే వరకు ఓటర్ల లిస్టులో మార్పులు చేర్పులు ఉంటాయి
- సీఈవో ఆంధ్ర వెబ్సైట్లో ఓటర్ లిస్టు ప్రదర్శన
- పల్నాడు జిల్లాలో మొత్తం ఓటర్లు 17,12,829
- కారణాలు చేత తొలగించిన ఓట్లు 1,03,758
- కొత్తగా చేర్చబడిన ఓట్లు 1,11,178
- ప్రతి బుధవారం డైల్ యువర్ కలెక్టర్
- ప్రతి పోలింగ్ బూత్ లో ఓటర్ లిస్ట్ ప్రదర్శన

**నరసరావుపేట మేజర్ న్యూస్**

ఏపీలో ప్రత్యేక సమగ్ర సవరణ - 2024 ఓటర్ల తుది జాబితాను జిల్లాల వారీగా కేంద్ర ఎన్నికల సంఘం సోమవారం విడుదల చేసింది. గత ఏడాది అక్టోబరు 27న విడుదలైన ముసాయిదా జాబితాలో పెద్ద ఎత్తున అక్రమాలు, అవకతవకులు చేసుకున్నాయి అని ప్రతిపక్ష పార్టీలు చేసిన ఆరోపణల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం ప్రత్యేక సమగ్ర సవరణ పేరుతో ఓటర్ల లిస్టులో మార్పులు చేర్పులు చేసింది. దీన్ని తుది జాబితా గా సోమవారం ప్రకటించింది. కానీ ఇది తుది జాబితా కాదని చివరి నామినేషన్ రోజు వరకు ఓటర్ల లిస్టులో మార్పులు చేర్పులు ఉంటాయని పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ స్పష్టం చేశారు. ఇక ఎన్నికల సంఘం సీఈవో ఆంధ్ర వెబ్సైట్లో జిల్లాల వారీగా తుది ఓటర్ల జాబితాను అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా వెబ్‌సైట్‌లో మిగతా 3వ పేజీలో

## ఇరువైపులా భీష్మించారు
# అంతర్మధనంలో అంగన్‌వాడీలు

- ఇప్పటికే ఎస్మా ప్రయోగించిన ప్రభుత్వం
- విధుల్లో చేరకుంటే తొలగింపునకు ఆదేశాలు
- 41 రోజులుగా కొనసాగుతోన్న సమ్మె
- సర్కార్ చర్యలతో 10 శాతంమే విధుల్లోకి
- డిమాండ్స్ పరిష్కరించే సమ్మెపై నో కాంప్రమైజ్
- తెగేదాక లాగకూడదంటోన్న తల్లిదండ్రులు

**నేటి దిన పత్రిక స్యూ బ్యూరో, పల్నాడు జిల్లా**

భీష్మించారు.. ఎడ్డం అంటే తెడ్డెం.. తెడ్డెం అంటే ఎడ్డం అంటూ ఇటు ప్రభుత్వం, అటు అంగన్‌వాడీలు భీష్మించారు. ఇరు వైపులా సానుకూల దృక్పదం ఉంటే సమస్య మపరిష్కారం అవుతుంది. ఈవిషయంలో కొంత ప్రభుత్వం సానుకూల నిర్ణయాలు తీసుకున్నా అంగన్‌వాడీలు మొండికేయడం మిగతా 3వ పేజీలో



## బెజగం రవికుమార్‌కు పౌరాణిక నట కళారత్న పురస్కారం ప్రధానం




సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

బెజగం రవి కుమార్ కి లిటిల్ ఛాంప్స్ అకాడమీ ఆఫ్ ఇండియా వారి శ్రీ కృష్ణ దేవరాయ " పౌరాణిక నట కళారత్న " పురస్కారం ప్రధానం చేయడం జరిగింది. ఒంగోలు లోని శర్మ జూనియర్ కాలేజీ ఆవరణలో లిటిల్ ఛాంప్స్ అకాడమీ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో శివ సాయి నాట్య మండలి వారు దాదాపు 80మందిని రిపబ్లిక్ డే పురస్కారాల పేరుతో పురస్కారాలను ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంనకు లిటిల్ ఛాంప్స్ అకాడమీ ఆఫ్ ఇండియా అధ్యక్షులు కొలకలూరి రవి బాబు, అకాడమీ సెక్రటరీ కె . బుచ్చేశ్వరరావు, శ్రీ శివ సాయి నాట్యాలయం ఫౌండర్ కె . పావని చైతన్య, నిర్వాహకులు నాజర్ అహ్మదులు ముఖ్య అతిథులుగా పాల్గొని పురస్కారలను ప్రధానం చేసారు. ఈ కార్యక్రమం లో పల్నాడు జిల్లా సత్తెనపల్లి పట్టణ%శీ%కు చెందిన వర్ధమన పౌరాణిక కళాకారుడు బెజగం రవి కుమార్ కి పౌరాణిక రంగం లో " శ్రీ కృష్ణ దేవరాయ పౌరాణిక నట కళా రత్న " పురస్కారం ప్రధానం చేసారు. పురస్కరాల గ్రహీతకు బంగారు నంది, ప్రశంస పత్రం జ్ఞాపిక ప్రధానం చేసారు. తదుపరి పురస్కార కర్తలను అభినందించారు. సత్తెనపల్లి లో వివిధ కళా సంస్థల అధ్యక్షులు మిత్రులు, మరియు శ్రేయోభిలాషులు రవి కుమార్ ని అభినందించారు.

## పెదకూరపాడు నియోజకవర్గ స్థాయిలో 25 న సాంస్కృతిక పోటీలు

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్



గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఈనెల 25వ తేదీన క్రోసూరు గ్రామంలోని షేక్ ఖు దావన్ కళా వేదిక జిల్లా పరిషత్ హై స్కూల్ మైదానం నందు పెదకూరపాడు నియోజకవర్గ స్థాయిలో దేశభక్తి పాటలు పోటీలు నిర్వహిస్తున్నట్లు శిఖా శాంసన్ సోమవారం తెలిపారు. దేశభక్తి పాటలకు, డ్యాన్స్ పోటీలకు ప్రభుత్వ, ప్రైవేటు ఉన్నత పాఠశాలల కళాశాలల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన వచ్చు నన్నారు. నిమ్మకాయ, స్పూన్ నడక పోటీలలో మహిళలు మాత్రమే పాల్గొనాలన్నారు. దేశభక్తి పాటలు పోటీలలో ఆడ, మగవారు ఏ వయసు వారైనా పాల్గొనవచ్చు నని ఆయన పేర్కొన్నారు. పైన పేర్కొన్న మూడు రకాల పోటీలలో పాల్గొనదలిచినవారు 9849066412 మొబైల్ నెంబర్ నందు 24వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపల తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. పోటీలకు ఎటువంటి ఎంట్రీ ఫీజు లేదన్నారు. ప్రవేశం ఉచితం అని పేర్కొన్నారు. బెల్లంకొండ, అచ్చంపేట, అమరావతి, క్రోసూరు, పెదకూరపాడు మండలాల్లోని విద్యార్థినీ, విద్యార్థులు, మహిళలు ఈ పోటీలో పాల్గొనుటకు అర్హులని ఆయన తెలియజేశారు. పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు అనేక ప్రోత్సాహకర బహుమతులు అందజేయబడతాయని శాంసన్ తెలిపారు.

## మాధవి మరణానికి సంతాపం తెలియజేసిన మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు



చిలకలూరిపేట, మేజర్ న్యూస్

జగ్గాపురం గ్రామంలో ఎస్సీ కాలనీ కి చెందిన కంభంపాటి కోటయ్య కుమార్తె మాధవి(17) సంవత్సరల పాప గత కొంతకాలంగా తీవ్రమైన జ్వరము తో బాధ పడుతూ, ఉదయం మరణించటం జరిగింది. అది తెలిసిన మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వారికి ప్రత్తిపాటి ఫౌండేషన్ ద్వారా 10,000/- రూపాయలు ఆర్థిక సహాయన్ని యడ్లపాడు తెలుగుదేశం పార్టీ మండల ప్రెసిడెంట్ కామినేని సాయిబాబు , జగ్గపురం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పోపురి శ్రీనివాసరావు వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియచేసి,ఆర్థిక సహాయాన్ని అందజేయటం జరిగింది.

# అంగన్వాడీలను అరెస్టు చేయటం అప్రజాస్వామీకం




సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

అంగన్వాడీలను అరెస్టు చేయటం అప్రజా స్వామీకం. జగనన్నకు చెబుదాం రండి అనే కార్యక్రమంలో అంగన్వాడీలు పడే బాధలు వాళ్ళ ఇబ్బందులు వాళ్ళ కోరికలను ముఖ్యమంత్రి కి వివరిద్దామని బయలుదేరిన అంగన్వాడీలను ఎక్కడికక్కడ అరెస్టు చేయటం అప్రజా స్వామీకం. 2019లో జగన్మోహన్ రెడ్డి గారు పాదయాత్ర సందర్భంగా అంగన్వాడీలకు సమాన పనికి సమాన వేతనం ఇస్తాను, బీమా సౌకర్యం కల్పిస్తాను అని చెప్పిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారం వచ్చిన తర్వాత ఆ హామీలను అమలు చేయకపోగా చట్టవిరుద్ధంగా అరెస్టు చేయటం నిర్బంధించటం రాజ్యాంగ విరుద్ధం .పాదయాత్ర సందర్భంగా జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీనే ఈరోజు అడుగుతున్నారు గాని ప్రత్యేకంగా అంగనవాడీలకు గొంతెమ్మ కోర్కెలను అడగటం లేదు. రాష్ట్రవ్యాప్తంగా అంగని వాడి లను అరెస్టు చేయటాన్ని వ్యతిరేకిస్తూ... సోమవారం సత్తెనపల్లి పోలీస్ స్టేషన్లో , అరెస్ట్ అయిన అంగన్వాడి కార్యకర్తలను కలిసి వాళ్లకు ధైర్యం చెప్పి, అండగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ తరపున హామీని ఇచ్చారు. సత్తెనపల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దాసరి జ్ఞాన్ రాజు పాల్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు జిల్లెల్ల పాల్ రాజ్, సీనియర్ నేత షేక్ చాంద్ బాషా, పట్టణ ఎస్సీ సెల్ నాయకులు గుజ్జర్లపూడి కన్నా, బీసీ సెల్ నాయకులు మంగళపూరి శంకర్, తదితరులు అంగన్వాడీ కార్యకర్తలను పోలీస్ స్టేషన్లో పరామర్శించి మేము అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

**అంగన్వాడీలను తక్షణమే విడుదల చేయాలి: సిపిఐ పల్నాడు జిల్లా కార్యవర్గ సభ్యుడు**

నరిశేటి వేణుగోపాల్ డిమాండ్ 41రోజులుగా తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం శాంతియుతంగా ఆందోళన చేస్తున్న అంగన్వాడీలు జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో భాగంగా నేడు విజయవాడ తరలి వెళుతున్న సందర్భంగా సత్తెనపల్లి రైల్వే స్టేషన్ వద్ద స్థానిక పోలీసులు అంగన్వాడీలను అప్రజాస్వామికంగా అదుపులోకి తీసుకుని పోలీసు స్టేషన్ కు తరలించి నిర్బంధించడం అమానుషం. తక్షణమే పోలీసుల అదుపులో ఉన్న అంగన్వాడీలను, ప్రజా సంఘాల నేతలను విడుదల చేయాలని సిపిఐ పల్నాడు జిల్లా కార్యవర్గ సభ్యుడు, న్యాయవాది, నరిశేటివేణుగోపాల్‌డిమాండ్‌చేసారు.

# పట్టణంలో వైభవంగా.. నగర సంకీర్తన ఊరేగింపు

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్





అయోధ్య లో శ్రీ బాల రాముని విగ్రహ ప్రతిష్ఠ సంధర్భముగా... పల్నాడు జిల్లా సత్తెనపల్లి పట్టణంలో నారాయణ సేన నగర సంకీర్తన జరిగింది. నారాయణ సేన వారి ఆధ్వ ర్యం లో పట్టణంలోని కట్టమూరి వారి వీధి రామాలయం వరకు ఊరేగింపు కార్యక్రమం నిర్వహిం చారు. మర్యాద పురుషోత్తముడు శ్రీరాముని చిత్రపటాన్ని శ్రీ రామ జయ రామ... జయజయ రామ.. గానము తో కట్టమూరి వారి వీధి రామాలయం వంకు ఊరేగింపు కార్యక్రమం నిర్వ హించారు. అదేవిధంగా కట్టమూరి వారి వీధి రామాలయం వద్ద శ్రీ ఆర్యవైశ్య చలివేంద్ర సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అయోధ్య లైవ్ ప్రోగ్రాం ను శ్రీ రామ భక్తులు వీక్షించారు.

# అయోధ్యని తలపిస్తున్న విజయపురిసౌత్ గ్రామము

విజయపురిసౌత్, మేజర్‌న్యూస్



విజయపురిసౌత్ గ్రామంలో 500 ఏళ్ల నుంచి ఎదురుచూస్తున్న అయోధ్య రామ మందిర నిర్మాణం పూర్తి అయ్యి శ్రీ బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట సోమవారం జరుగుతున్న సందర్భంగా స్థానిక శ్రీ సీతారామలయంలో ఉదయం ఎనిమిది గంటలకు శ్రీ రాముల వారి విగ్రహానికి అభిషేకం చేసి తదుపరి హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధికంగా పాల్గొని శ్రీరాముడి వారి ఆశీస్సులను తీసుకున్నారు. అనం తరం సామూహికంగా వీక్షించడానికి దేవాలయానికి వచ్చిన భక్తులందరికీ ఎల్ఈడి స్క్రీన్ పైన అయోధ్యలో జరిగే శ్రీ బాల రాముని ప్రాణ ప్రతిష్ట తిలకించుటకు ఆలయ కమిటీ వారు అవకాశం కల్పించారు. భక్తులందరూ భక్తిశ్రద్ధలతో శ్రీ రామనామ జపం చేస్తూ అయోధ్యలోని ప్రాణ ప్రతిష్టను వీక్షించారు, తదుపరి వచ్చిన భక్తుల ందరూ తీర్థ, ప్రసాదాలు ఇచ్చారు ఈ కార్యక్రమానికి ముందుగా శ్రీ సీతా రామలయం కమిటీ, చత్రపతి శివాజీ మహారాజ్ సైన్యం అలాగే శ్రీ ఆచార్య సేవ పాదుక ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీరాములవారిని గ్రామ పురవీధులలో ఘనంగా జైశ్రీరామ్ అనే నినాదంతో శోభాయాత్ర నిర్వహించారు.

# వరికపూడి శెల ఎత్తిపోతల ప్రాజెక్టు నిధులు కేటాయించాలి

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్



పల్నాడు ప్రజల చిరకాల స్వప్నమైన వరికపూడి శెలఎత్తిపోతల ప్రాజెక్టునిర్మాణానికి ప్రభుత్వం వెంటనే నిధులు కేటాయించి, పనులు ప్రారంభించాలని పల్నాడు జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం సత్తెనపల్లి పట్టణం, 8 వ వార్డు లోని డాక్టర్.బీఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నవంబర్ 5 న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ ప్రాజెక్టు శంకుస్థాపన చేసి అరవై ఏడు రోజులు అవుతున్నా నేటికీ నిధులు లేవు, పనులు ప్రారంభించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తొలుత నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి 1996 మార్చి 5 న శిరిగిరిపాడులో, 2008 జూన్ 6 న దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి వెల్దుర్తి మండలం గంగలకుంట వద్ద శంకుస్థాపన చేశారని ఆయన మరణంతో ప్రాజెక్టు అటకెక్కిందన్నారు. 2019 ఫిబ్రవరి 6వ తేదీన చంద్రబాబు నాయుడు ప్రభుత్వం జీవో నెంబర్104 ద్వారా వెల్దుర్తి మండలంలో 24,900 ఎకరాలకు నీరు అందించడానికి రూ.340 కోట్లు కేటాయించి ప్రాజెక్టు పనులకు అనుమతించారని వివరించారు. అయితే రెండు నెలల్లో ఎన్నికలు జరిగి ప్రభుత్వం మారిపోవటంతో పనులు నిలిచిపోయాయని, పర్యావరణ అనుమతులు వచ్చాయని, ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి రెండు నెలల క్రితం శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. రూ.1250 కోట్లు అంచనాలతో జీవో నెంబర్ 177 ద్వారా రూ.3.97 కోట్లు మంజూరు చేశామని నీటి పారుదల శాఖ మంత్రి అంబటి రాంబాబు చెబుతున్నారన్నారు. 2024సార్వత్రిక ఎన్నికలకు కేవలం ఇంకా రెండు మూడు నెలలు మాత్రమే సమయం ఉందని ఈ సమయంలోనే పనులు ప్రారంభిస్తారా..? గతంలో లాగే శంకుస్థాపనకే పరిమితం చేస్తారా...!? అని పల్నాడు వాసులుగా ప్రశ్నిస్తున్నామని పేర్కొన్నారు. ప్రాజెక్టు పూర్తయితే సుమారు 1.20 లక్షల ఎకరాలకు సాగునీరు,100 గ్రామాలకు పైగా తాగునీరు అందుతుందన్నారు. మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి, దుగ్గి మండలాలు, వినుకొండ నియోజకవర్గం బొల్లాపల్లి, ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో పుల్లల చెరువు పూర్తిగా లబ్ది పొందుతాయని ఆయన చెప్పారు. అనంతరం నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించేలా చూడాలని అంబేద్కర్ కు నాయకులు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు మాతంగి సుధాకర్ రావ్, నాయకులు నందిగం గురవయ్య, వర్ల వెంకటేశ్వర్లు, జడ కమల్ కుమార్, కొరబండి రాబర్ట్, బొక్క భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# 'రామ్‌లల్లా' దర్శనంతో.. పులకించిన భారతావని

(మొదటి పేజీ తరువాయి)



మత, వర్గ వివక్షతలకు తావులేకుండా ప్రతి ఒక్క భారతీయ కుటుంబం రామ నామంతో తరించిపోయింది. సుమారు 500 ఏళ్ళ హిందువులు కల సాకారం అయిన నేపథ్యంలో అనేక మంది హిందువుల కళ్ళలో ఆనంద భాష్పాలతో నిండిపోయాయి.అయోధ్య నుంచి శ్రీరాముని దర్శనం కోసం సమస్త భారతీయియులు వేయి కల్లతో క్రమతువును అనేక మార్టాలలో వాక్షించారు. కొందరు వివిధ మార్గాలలో అయోధ్యకు చేరుకుని రామ నామ జపంను ఆలకించారు.ఇదిలావుండగా, రామ్‌లల్లా ఫ్రణ ప్రతిష్ట క్రతువును టీవిలలో వీక్షించిన భక్తులు తరించిపోయారు. ఈ జన్మకు ఇది చాలంటూ అనేక మంది భక్తులు వ్యాఖ్యానించడం జరిగింది.జిల్లా వ్యాప్తంగా అనేక మండల, గ్రామాలలో రామనామ జపం పందిల్లె వేసి ప్రతి ఒక్కరు వీక్షించే విధంగా టీవిలను కూడా ఏర్పాడు చేశారు. ఉదయం 7గంటల నుంచి అనేక మండలాలలో శ్రీరామ భజన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

**భక్తులకు దర్శన మిచ్చిన నీలమేఘశ్యాముడు :**

ధవళవర్ణ శిల్ప శోభిత గర్భాలయంలోస్వర్ణాభరణాలతో మెరిసిపోతోన్న నీలమేఘ శ్యాముడు దేశ వ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది భక్తులకు దర్శనభాగ్యం కలిగించారు. ఎడమవిల్లు,కుడిచేతిలో బాణంతో చిరుదరహాసం, ప్రసన్నవదనంతో బాలరాముడు దర్శనం మిచ్చారు. ఆ అందాల రాముడును చూడటానికి భక్తులు కళ్ళు కాయలు కాచేలా వేచి ఉండి చూశారు. ఎక్కడ రెప్పవాలితే ఆ నీలమేఘ శ్యాముని రూపం చూడలేమోనన్న భావనతో ప్రతి ఒక్కరు వేచి ఉండి స్వామిని దర్శించుకున్నారు.కాగా అయోధ్యలో జరుగుతోన్న రాముని విగ్రహ ప్రతిష్టను చూసేందుకు అనేక ప్రభుత్వ, ప్రవేటు కార్యాలయాలకు సెలవు ఇచ్చినట్లుగా తెలుస్తోంది. అనేక వ్యాపార సంస్థలను మూసివేసి ఇంటిదగ్గర ఏర్పాటు చేసిన రామనామజపం పందిళ్ళలో కూర్చుని శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట క్రమతువును టివీలలో ప్రత్యక్ష ప్రసారాలలో వీక్షించారు.

# ఇది ఓటర్ల తుది జాబితా కాదు

(మొదటి పేజీ తరువాయి)

అప్లోడ్ చేసినట్లు తెలిపింది. జాబితాను ఎక్కడికక్కడే ప్రదర్శించాలని కలెక్టర్లకు ఈసీ ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్రంలో మొత్తం 4,08,07,256 ఓటర్లు ఉన్నారు. వారిలో పురుషులు 2,00,09,275 మంది ఉండగా.. మహిళలు 2,07,37,065 గా ఉన్నారు.

**పల్నాడు జిల్లాలో**

పల్నాడు జిల్లా ప్రత్యేక సమగ్ర సవరణ ఓటర్ లిస్టును జిల్లా కలెక్టర్ శివశంకర్ సోమవారం విడుదల చేశారు. నరసరావుపేట పురపాలక సంస్థ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఓటర్ల వివరాలు వెల్లడించారు. కలెక్టర్ మాట్లాడుతూ రానున్న ఎన్నికలు ప్రశాంతంగా, పారద ర్శంగా, ఎటువంటి అవాంచనీయ సంఘటనలకు తావు లేకుండా నిర్వహించ డానికి అందరూ సహకరించాలని అన్నారు. జిల్లాలోని 1926 పోలింగ్ కేంద్రాలలో అసోసియేట్ మినిమం వెసిలిటీస్ ఏర్పాటు చేశామన్నారు. నామినేషన్ ప్రక్రియ వరకు ఓటరు లిస్టులో మార్పులు చేర్పులు ఉంటాయన్నారు. ప్రతి బుధవారం ఉదయం 9 గం నుండి 11 గం వరకు ఎన్నికలకు సంబంధించి డయిల్ యువర్ కలెక్టర్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో ప్రత్యేక సారాంశ సవరణ-2024 కార్యక్రమ ద్వారా 06/01 /2024 నుండి 12/01/2024 వరకు పల్నాడు జిల్లాలో మొత్తం ఓటర్లు 17,12,829 ఉన్నారన్నారు. 1,11,178 నూతన వోటర్లుగా నమోదు చేయగా 1,03,788ఓట్లు తొలగించడం జరిగిందన్నారు. అందులో మరణించినవారిఓట్లు 60,678, బదిలీ అయిన ఓట్లు 30,907 మరియు పునరావృతమైన ఓట్లు 12,203 గా ఉన్నాయన్నారు. వి.వి.ప్యాట్స్ 130 శాతం అందుబాటులో ఉంచామన్నారు. జిల్లాలోని 1926 పోలింగ్ కేంద్రాలలో అసోసియేట్ మినిమం వెసిలిటీస్ (ఫర్నీచర్, లైట్స్, ర్యాంప్, మరుగుదొడ్లు, త్రాగు నీరు) ఏర్పాటు చేశామన్నారు. నామినేషన్ ప్రక్రియ వరకు ఓటరు లిస్టులో మార్పులు చేర్పులు ఉంటాఉయన్నారు, 26,083 మంది దివ్యాంగులు ఓటు హక్కు కలిగి ఉన్నారన్నారు. రానున్న ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శంగా, ఎటువంటి అవాంచనీయ సంఘటనలకు తావు లేకుండా నిర్వహించడానికి తమ సహకారం అందించాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి వినాయకం తదితరులు పాల్గొన్ననారు. ప్రతి బుధవారం ఉదయం 9 గంటల నుండి11 గంటల వరకు రాజకీయ పార్టీల సమక్షంలో ఎన్నికలకు సంబంధించి సమస్యల పరిష్కారానికి 0864 -7252999 నంబరుకు ఫోన్ చేసి సమస్యలు పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# గ్రామాలలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి

## మల్లెల రాజేష్‌నాయుడు ఆదేశాల మేరకు కనపర్రు గ్రామంలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్
## ఇంటింటి సర్వే నిర్వహించిన ఆరోగ్య సిబ్బంది - ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు

**నాదెండ్ల, మేజర్ న్యూస్:** పట్టణం, గ్రామాలలో పారిశుధ్యం, తాగునీరు వంటి కనీస మౌలిక వసతుల కల్పనలో లోపాలు తలెత్తకుండా ప్రత్యేక దృష్టిసారించాలని వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు మునిసిపల్, నాదెండ్ల, యడ్లపాడు, చిలకలూరిపేట మండలాల అధికారులకు సూచించారు. నాదెండ్ల మండలంలోని కనపర్రు గ్రామంలో జ్వరాలు ప్రబలాయన్న సమాచారం తెలుసుకున్న మల్లెల రాజేష్‌నాయుడు ఆదేశాల మేరకు సిబ్బంది గ్రామంలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు. ఆరోగ్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించి రక్త నమూనాలు సేకరించారు. వైద్య పరీక్షలు నిర్వహించి ఇంటింటికీ మందులు అందజేశారు. సోమవారం ప్రత్యేక వైద్యశిబిరం ఏర్పాటు చేసి సేవలు అందించారు. సర్పంచ్ పెరుమాళ్లపల్లి వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ సభ్యులు సీతారామయ్య, జిల్లా మలేరియా అధికారి రవీంద్ర రత్నాకర్, సబ్ యూనిట్ అధికారి నారాయణ, హెల్త్ సూపర్‌వైజర్ శ్రీనివాసరావు, సిబ్బంది రత్నబాబు, జి. నాగేశ్వరరావులు పాల్గొన్నారు.



## పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట
# ఆత్మహత్యాయత్నం



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** రొంపిచర్లకి చెందిన శివకృష్ణ అనే దళిత యువకుడు ఆక్రమణకు గరైన తన స్థలాన్ని ఇప్పించాలని కోరుతూ సోమవారం పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆత్మ హత్య ప్రయత్నం చేశాడు. పురుగుల మందు తాగబోయిన శివకృష్ణని పోలీసులు అడ్డుకున్నారు. రొంపిచర్ల గ్రామంలో తనకు తన తల్లికి ప్రభుత్వం ఇచ్చిన స్థలాన్ని చిలకలూరిపేటలో పనిచేసే హెడ్ కానిస్టేబుల్ ఉయ్యాల రమేష్ అతని అనుచరులు కబ్జా చేశారని ఆరోపణ చేశారు. కట్టుకున్న ఇంటిని కూడా ధ్వంసం చేసి హెడ్ కానిస్టేబుల్ రమేష్ ఆక్రమించుకున్నారని బాధితుడు ఆరోపణ చేశాడు. ఎన్ని సార్లు అధికారులకు,, పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. ఉన్నతాధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరాడు.

## చెన్నాయి పాలెం గ్రామంలో సీతారాముల
# కళ్యాణ మహోత్సవం

**మాచవరం మేజర్ న్యూస్ :** అయోధ్యలో శ్రీ శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట మహోత్సవంలో భాగంగామాచవరం మండలం చెన్నాయిపాలెం గ్రామంలో శ్రీరాముని ఊరేగింపు కార్యక్రమం అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు గ్రామ సర్పంచి ఒట్టే రాంరెడ్డి దంపతులు. గేదె పేరెడ్ దంపతులు మండల పెద రామకోటయ్య దంపతులు శ్రీ రాముల కళ్యాణం నాని జరిపించారు గ్రామ ప్రజలు పెద్దలు ఈ కార్యక్రమం పాల్గొని జైశ్రీరామ్ జైశ్రీరామ్ జైశ్రీరామ్ శ్రీరామ కళ్యాణోత్సవం జరిపించారు.



# ఇరువైపులా భీష్మించారు.. అంతర్మధనంలో అంగన్‌వాడీలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వానికి ఆగ్రహం తెప్పిస్తోంది. అదే విధంగా తల్లిదండ్రులలో కూడా అసహనాన్ని రప్పిస్తోంది. ప్రభుత్వ ఆర్థిక పరిస్థితులను అర్థం చేసుకోకుండా అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మెపై ఇప్పుడిప్పుడే ప్రజల్లో ఆగ్రహం తెప్పిస్తోంది. వారు చేసిన డిమాండ్లు అన్నింటినీ పరిష్కరించాలంటే ఆర్థిక పరిస్థితి అర్థం చేసుకుండా చేపట్టిన ఈ సమ్మెపై ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం చేస్తుంది. ఇప్పటి వరకు అనేక దఫాలుగా చర్చల జరిపిన నేపథ్యంలో కొన్ని డిమాండ్లను అంగీకరించారు. అయితే ఆర్థిక పరమైన వ్యత్యాసాయలను పరిగణలోకి తీసుకోకుండా కొన్ని పార్టీ అనుబంధ సంఘాల చెప్పిన విధంగా విధులకు గైర్హాజరు కావడం, దీక్షలకు దిగడం భావ్యం కాదని వెంటనే విధుల్లోకి చేరాని ప్రభుత్వం విన్నవించింది. మరో మూడు మాసాల్లో ఎన్నికలు ఉండటాన్ని పరిగణలోకి తీసుకున్న యూనియన్ నేతలు ఇప్పుడైతే ప్రభుత్వం దిగివచ్చి సమస్యలను పరిష్కరిస్తుందన్న భావనతో అంగన్‌వాడీలను సమ్మెలకు దించారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.దీంతో వారు సమ్మెలకు దిగారన్న భావన సర&త్రా వ్యక్తమవుతోంది. ప్రభుత్వం ఎన్ని విజ్ఞప్తులు చేసినా పట్టించుకోక పోవడంతో ప్రభుత&ం ఆగ్రహం వ్యక్తం చేస్తుంది. దీంతో సమ్మెపై ఎస్మా ప్రయోగించింది. వారం రోజులలో విధుల్లోకి చేరాలని లేని పక్షంలో విధుల నుంచి తొలగించాల్సి వస్తుందని ప్రభుత్వం హెచ్చఅయరికలు జారీ చేసింది. దీంతో సుమారు 10 శాతం మంది అంగన్‌వాడీలు విధుల్లోకి చేరారు. ప్రభుత్వం అనేక చర్యలు తీసుకోవాలని భావించినప్పటికీ విధుల్లోకి చేరకపోవడంతో ప్రభుత్వ సిఎస్ జీవో జారీ చేశారు. విధుల్లోకి చేరని వారిని తొలగించి కొత్త వారిని తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించింది. కాగా, రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 1.10 లక్షల మంది అంగన్‌వాడీ ఉన్నారు.55 వేల 607 కేంద్రాలలో పని చేస్తున్నారు. సమ్మె ప్రారంభం అయిన దగ్గర నుంచి నేటి వరకు అనేక మంది అంగన్‌వాడీలు, ఆయాలు కేంద్రాలకు దూరంగా ఉన్నారు. ఆయా కేంద్రాలలో పిల్లకు అందిస్తున్న పౌష్టి కాహారం నిలిచి పోయింది. అదే విధంగా గర్భిణీలకు అందజేయాల్సిన పౌష్టిక ఆహారం కూడా నిలిచి పోయింది. కాగా,ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నఆరన్న భావనతో ప్రభుత్వం అనేక రకాలుగా చర్చలు జరిపింది. అయినా అంగన్‌వాడీలు మొండికేస్తున్నారు. అంగన్‌వాడీ డిమాండ్లలో భాగంగా వారికి కనీసం రూ.నెలకు 26 వేతనం తోపాటుగా, గ్రాట్యుటీ,రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కావాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే ప్రభుత్వానికి ఇవ్వాలని సానుకూలత ఉన్నప్పటికీ రాష్ట్ర ఆర్థిక పరిస్తితి దృష్ట్యా ఇవ్వలేక పోతున్నఆమిన రానున్న జూన్ మాసం నుంచి ఇవ్వఆలన్న ప్రయత్నం చేస్తామని చెప్పినా వినిపించు కోవడం లేదని ప్రభుత్వం వాదనగా ఉంది. అయినా తమ డిమాండ్ల సాధన కోసం మెట్టు దిగేది లేదని చెబుతున్నారు. దీంతో ప్రభుత్వంకు ఆగ్రహం తెప్పించింది. అనేక అంశాలలో అంగన్‌వాడీలపై సానుకూల దృక్పదంతో ఉన్నా వారు సమ్మెను విరమించకపోవడంతో విధుల్లో లేని వారిని తొలగించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

**41వ రోజు కొనసాగుతోన్న సమ్మె:**

ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటున్నప్పటకీ అంగన్‌వాడీలు బెదరకుండా సమ్మెను కొనసాగి స్తున్నారు. సోమవారం నాటికి తమ సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్నా వాటిని సానుకూల దృక్పతంలో పరిష్కరించకుండా బెదిరింపులకు దిగుతున్నారని అంగన్‌వాడీలు ఆరోపిస్తున్నారు.

# రామ నామంతో దద్దరిలిన దేవాలయాలు



మాచవరం, మేజర్‌న్యూస్

మాచవరం మండలం చెన్నాయిపాలెం గ్రామంలో శ్రీశ్రీ శ్రీరాముల వారి పటానికి పూల మాలవేసి అయోధ్యలోని శ్రీ రాముల వారి బాల రాముడు ప్రతిష్టించుకొని పురస్కరించుకొని జైశ్రీరామ్... జైశ్రీరామ్ దేశమంతటా యావత్ హిందూ ప్రతి ఒక్కరు నోటా జైశ్రీరామ్ జైశ్రీరామ్.. సంకీర్తనామంతో చెన్నై పాలెం గ్రామంలో ప్రజానీకం అందరూ పూజా కార్యక్రమం పాల్గొన్నారు. గ్రామ పెద్దలు అందరూ పిల్లలు ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొన్నారు .రాముని శోభయాత్ర గ్రామాల్లో మాచవరం అయోధ్యలో బలా రాముడి ప్రాణః ప్రతిష్ట కార్యక్రమము పురస్కరించుకుని మండలంలోని అన్ని గ్రామాల్లో మరియు చెన్నాయపాలెం గ్రామం లోని కోదండరామా స్వామి దేవాలయం లో సోమవారం రోజు విశేష మైన పూజ కార్యక్రమాలు శోభయాత్ర శాంతి కళ్యాణము భక్తుల యొక్క కరతలధ్వనుల మధ్య ఘనంగా నిర్వహించారు గ్రామ పురవీధుల్లో మహిళ కోలాటం ద్వారా ఊరేగింపుగా వెళ్ళి ఇంటికి శ్రీరాముడు దర్శణ భాగ్యం కలిగించించారు. ముందు గ్రామ పురోహితులు బ్రహ్మశ్రీ జానపాటి సీతారామశర్మ పూజ కైంకర్యాలు నిర్వహించి గ్రామంలో శోభయాత్రను గ్రామ సర్పంచులు మండ్ల పెద్దరామకోటయ్య వట్టే రామిరెడ్డి యాడ్ డైరెక్టర్ వీర్ల సుబ్బారావు ప్రారంభించారు అయోధ్యలో శ్రీ రాముని విగ్రహ పాణః ప్రతిష్ట

## శ్రీ రామ నామంతో మారుమోగిన రెంటచింతల



రెంటచింతల మేజర్ న్యూస్ అయోధ్యలో రాముల వారి ప్రాణ ప్రతిష్ఠ భారతావనికి ఆధ్యాత్మిక వెలుగులు వన్నెతెస్తున్న తరుణంలో మండలంలోని పలు రామాలయాలు సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి. ఆలయాల్లో ప్రత్యేక పూజలతో పాటు సుందర అలంకరణలు,ఊరేగింపులతో ఊరూ వాడా శోభాయమానంగా మారింది.స్థానిక ఆంజనేయస్వామి మాన్యంలో అనిల్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో జైశ్రీరామ్ అంటూ గ్రామంలో వీధి వీధిన ర్యాలీ నిర్వహించారు, శివరామకృష్ణ సేవా మందిరంలో వేకువ జామునే విశేష పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి శ్రీరామ పాదుక పూజా కార్యక్రమం, అఖండ రామనామ జపం,శ్రీరామ సంకీర్తనా గానం, అర్చన , హనుమాన్ చాలీసా పారాయణం, ఉత్సవమూర్తులకు అభిషేకాలు జరిగాయి.అయోధ్యలోని బాల రాముడి విగ్రహ ప్రతిష్ఠ శుభ సందర్భంగా మండల కేంద్రమైన రెంటచింతలలో శ్రీరామ నామం ప్రతిధ్వనించింది.శ్రీ శివరామకృష్ణ సేవా మండలి ఆధ్వర్యంలో శ్రీరాముని ఎత్తైన చిత్తరువుతో స్థానిక రామకృష్ణ గురుకుల పాఠశాల విద్యార్థులు అయోధ్య జెండాలు చేతబూని పురవీధుల్లో సాగిన శోభాయాత్ర జైశ్రీరామ్ నినాదాలు, భక్తుల రామ నామస్మరణతో మార్మోగింది.మంగళ వాయిద్యాలు, బాణసంచా పేలుళ్లు, చెక్కభజనలు,భజరంగ్ విన్యాసాలతో సాగిన శోభాయాత్ర భక్తి పారవశ్యం కలిగించింది.మధ్యాహ్నం రామతత్వం మీద ప్రసంగాలు, ఆధ్యాత్మిక ప్రవచనాలు, సాయంత్రం దీపాలంకరణ, రాత్రి భజనలు, గ్రామోత్సవం నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదానం చేపట్టారు.ఇంటి ముందు రంగవల్లులు తీర్చిదిద్ది,కాషాయ జెండాలు,తోరణాలు కట్టి దీపాలు వెలిగించి జగదభిరాముడికి హారతులు ఇవ్వడంతో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది. శోభాయాత్రలో భక్తులకు ఆర్యవైశ్య పెద్దలు ఏచూరి వెంకట సైదయ్య,ఆకుల నరసింహారావు అరటి పండ్లు వితరణ చేశారు. శోభాయాత్రల్లో ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, అయోధ్య రాముడు, కాశిరెడ్డినాళం బాబు, పెద్ద సంఖ్యలో మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

సమయంలో హరినామ కీర్తనలు భక్తులు చేజరిగిన్నాయి ఇంట్లో శ్రీరాముని పూజ ఐదు దీపాలు వెలిగించి రామ భక్తి చాటారు రాముని గూర్చి సంకీర్తన నామం భక్తుల అలరించాయి ఈకార్యక్రమంలో మండ్ల చిన్నరామకోటయ్య వట్టే రాఘవరెడ్డి నాగభూషణం గీదా చిన్నసైదారెడ్డి పేర్రెడ్డి వీర్ల నాగేశ్వరరావు భీమవరపు రామకోటయ్య శ్రీను నరసింహ రావు ఆతుకూరి కృష్ణ మూర్తి గుప్త, రంగయ్యగుప్త దవులూరి నరసిం హరావు రామభక్త బృందం సభ్యులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు పాల్గొన్నారు.

## అయోధ్య శ్రీరామ మందిరం ప్రారంభోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

అయోధ్య శ్రీరామ మందిరం ప్రారంభోత్సవం సందర్భంగా సత్తెనపల్లి పట్టణంలోని భవిరిశెట్టి వారి వీధిలో ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు కొత్త రామకృష్ణ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వడపప్పు, పానకం పంపిణీ చేశారు. ఆర్యవైశ్య యువజన సంఘం సేవా కార్యక్రమాలతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో కూడా ఎంతో చురుగ్గా పాల్గొంటుందని ప్రతి ఒక్క హిందు దైవంగా కొలిచే రామ మందిరం ప్రారంభోత్సవం సందర్భంగా సత్తెనపల్లిలో ఇలాంటి కార్యక్రమాలు



నిర్వహించడం ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుందని సింగరి మధుసూదన్ రావు అన్నారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మద్ది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... అయోధ్య శ్రీరామ మందిరం ప్రతికగా ఇక్కడ ఉత్సవ కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో ఆనందాన్ని కలగజేస్తుందని తెలియజేశారు. అందరి సహకారంతో ఈ ఉత్సవ కార్యక్రమాలు నిర్వహించామని, శ్రీరాముడు కలియుగ దైవం అని, అలాంటి శ్రీరాముడికి అయోధ్యలో అంగరంగ వైభవంగా మందిరం నిర్మాణం చేసి ప్రాణప్రతిష్ట చేస్తున్న సందర్భంగా ఇలాంటి ఉత్సవ కార్యక్రమాలు నిర్వహించి ప్రతి హిందువు యొక్క ధర్మాన్ని గుర్తు చేయడమేనని ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు కొత్త రామకృష్ణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సురేష్, దేవరపల్లి రాఘవ, దేవరపల్లి కాశీ విశ్వనాథం, బావిరిశెట్టి హరి,రవి,రెడ్డి సూర్య,సందీప్, కాపుగంటి రత్తయ్య, దేసు బాబు, శ్రీను, శ్రీ రాములు, సాయి, పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచితంగా ట్యాబ్స్ పంపిణీ



మాచవరం, మేజర్‌న్యూస్

మాచవరం మండలంలోని వేమవరం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే ఎనిమిదో తరగతి విద్యార్థులకు వరుసగా రెండో ఏడాది కూడా రాష్ట్ర ప్రభుత్వం ట్యాబ్స్ పంపిణీ చేసింది. పేదింటి పిల్లలు అంతర్జాతీయ వేదికపై తమ సత్తాచాటాలన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యం మేరకు రూ. కోట్ల వ్యయంతో బైజూస్ ప్రీలోడెడ్ కంటెంట్ గల ట్యాబ్స్‌ను పాఠశాలల్లోని విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేసింది. మాచవరం మండలం జడ్పిటిసి శివ యాదవ్ ఈ పంపిణీని ప్రారంభించారు. దాదాపు రూ.25000 కు పైగా మార్కెట్ విలువ గల ఒక్కో ట్యాబ్.. రూ.15,500 విలువ గల బైజూస్ కంటెంట్‌తో కలిపి ప్రతి విద్యార్థికీ రూ.33వేల మేర లబ్ధి చేకూరనుంది. ఇప్పుడిచ్చే ట్యాబ్స్‌తో కలిపి రెండేళ్లలో ఎనిమిదో తరగతి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు కలిపి రూ.1,305.74 కోట్ల విలువైన 9,52,925 ట్యాబ్‌లను ప్రభుత్వం అందించింది. వీటిల్లో ఎనిమిదో తరగతితో పాటు, 9, 10 తరగతుల బైజూస్ కంటెంట్‌ను కూడా లోడ్ చేయడంతో పాటు ఇంటర్మీడియట్ కంటెంట్ కూడా అప్‌లోడ్ చేసేందుకు వీలుగా ట్యాబ్ సామర్థ్యాన్ని 256 జీబీకి పెంచి అందిస్తున్నారు. ఇక గత ఏడాది విద్యార్థులు, ఉపాధ్యాయులకు 5,18,740 ట్యాబ్స్‌ను పంపిణీ చేశారు.

## విధులకు హాజరుకాని అంగన్వాడీ కార్యకర్తల తొలగింపు

ఈపూరు, మేజర్‌న్యూస్

మండల కేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాలయం నందు సోమవారం 12 మంది అంగన్వాడీ కార్యకర్తలను 5 మంది వెల్పర్లను విధుల నుండి తొలగించిన్నట్లు ఈపూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ ఇన్చార్జి పిడి అరుణ కుమారి తెలియజేసారు. అంగన్వాడి కార్యకర్తల హెల్పర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గత 42 రోజుల నుండి



నిరవధిక సమ్మె చేస్తు న్న అంగన్వాడీలకు షోకాజు నోటీ సులు ఇచ్చినప్పటికీ విధులలో చేరని అంగన్వాడి కార్యకర్తలు హెల్పర్లను ప్రభుత్వ ఆదేశాల మేరకు తొలగించామన్నారు. ఈపూరు, కూచినపల్లి, ఎర్రబాలెం, బొమ్మరాజు పల్లి, చిత్తాపురం, గోపువారి పాలెం, ఉప్పర పాలెం,అంగలూరు, కొండ్ర ముట్ల గ్రామాల్లో ఒక్కొక్కరు, కొచ్చర్ల లో 3అంగన్వాడీ కార్యకర్తలను కొచ్చర్ల మెయిన్, కొచ్చర్ల బీసీ, ఎర్రబాలెం, అంగలూరు, ఉప్పర పాలెం గ్రామాల్లోఒక్కొక్క హెల్పర్లను సస్పెండ్ చేశామని ఉదయం 10:30 లోపు విధుల్లో చేరిన వారిని తీసుకున్నామనిమిగిలినవారిని విధుల నుండి తొలగిస్తున్నట్లు ఉత్తర్వులు ఇచ్చామని సిడిపిఓ తెలిపారు.

## వెంకట సుబ్బారావు మరణం తీరని లోటు: మాజీ మంత్రి ప్రత్తిపాటి

చిలకలూరిపేట, మేజర్‌న్యూస్

వినుకొండ మండలం ఉమ్మడివరం గ్రామానికి చెందిన వెంకట సుబ్బారావు మరణం తీరని లోటని మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. తెదేపా సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్, మున్సప్ అయిన వీరగంధం వెంకటసుబ్బారావు సంస్మరణ సభకు పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులతో కలసి ప్రత్తిపాటి హాజరయ్యారు . దశదిన కర్మ సందర్భంగా సంస్మరణ సభలో



వెంకటసుబ్బారావు చిత్రపటానికి పూల మాలలతో నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన వెంకట సుబ్బారావు విగ్రహాన్ని ప్రత్తిపాటి, జీవీ ఆంజ నేయులు ఆవిష్కరించి... ఆయన కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ వెంకటసుబ్బారావు ఎప్పుడూ ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి పనిచేసే వారని కొనియాడారు. గ్రామాభి వృద్ధికి విశేష సేవలు అందించారని పేర్కొన్నారు. గ్రామానికి మంచి పను లు చేద్దామనే ఆలోచనతో వెంకట సుబ్బారావు ఉండేవారన్నారు. ఆయన ఆశయాలను క్నుటంబ సభ్యులు కొనసాగించాలని ప్రత్తిపాటి ఆకాం క్షించారు. వారికి తెలుగుదేశం పార్టీ, తమ సహకారం ఎప్పుడూ ఉంటుందనిఆ కుటుంబానికి అన్నివిధాలుగా మంచి జరగాలని ఆకాంక్షించారు.





# అంగన్వాడీలపై ప్రభుత్వం ఎస్మా చట్టం ప్రయోగం

## జిల్లాలో 693 మంది అంగన్వాడి కార్యకర్తలు 665మంది అంగన్వాడి సహాయకులను విధుల నుంచి తొలగింపు

నరసరావుపేట మేజర్ న్యూస్

ఏపీలో అంగన్ వాడీలు చేస్తున్న సమ్మె విరమించకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంది. వారిపై ఎస్మా చట్టాన్ని ప్రయోగించింది. సోమవారం ఉదయం 9.30 గంటల లోపు విధుల్లో హాజరుకాని వారిని తొలగిస్తామని రాష్ట్ర ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేసింది. దీంతో భయపడి కొంత మంది అంగన్ వాడీ వర్కర్లు విధుల్లో చేశారు. కానీ చాలామంది అంగన్వాడీలు ఇంకా సమ్మెలో కొనసాగుతున్నారు. దాంతో అంగన్‌వాడీలు, హెల్పర్లపై ఏపీ ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది. ఇందులో భాగంగా పలనాడు జిల్లాలో అంగన్వాడీ కార్యకర్తలు సహాయకులో మొత్తం కలిపి 1,358 మందిని తొలగిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శివశంకర్ ఆదేశాలు జారీ చేశారు. జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖకు చెందిన అంగన్వాడీ కార్యకర్తలు మరియు సహాయకులు 12-12-2023వతేది నుండి సమ్మెలో కొనసాగుతున్నారు.సోమవారం వరకు మొత్తం 2031 అంగన్వాడి సెంటర్లకు గాను 1372 సెంటర్లకు చెందిన 1299 మంది అంగన్వాడి కార్యకర్తలు మరియు 1253 మంది అంగన్వాడి సహాయకులు వారి యొక్క విధులలో తిరిగి చేరారని తెలిపారు. ఇంకను 693 మంది అంగన్వాడి కార్యకర్తలు మరియు 665 మంది అంగన్వాడి సహాయకులు విధుల్లో చేరకుండా సమ్మెలో కొనసాగుతున్నారు. వీరిని విదుల నుండి తొలగిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శివశంకర్ ఉత్తర్వులు జారీ చేశారు. అదేవిధంగా పై తెలిపిన తొలగింపు ఉత్తర్వుల వలన ఏర్పడే ఖాళీలకు అర్హులైన అభ్యర్థులు ధరఖాస్తు చేసుకొనుటకుగాను 2, 3 రోజులలో నోటిఫికేషన్ కూడా జారీ చేయబడునని తెలిపారు.

# అంగన్వాడీల అరెస్టు దుర్మార్గం

## రాష్ట్ర కాంగ్రెస్ కార్మిక ఉపాధ్యక్షులు షేక్ గౌస్



దాచేపల్లి, మేజర్ న్యూస్:

అంగన్వాడీల వర్కర్ల అరెస్టు దుర్మార్గం అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్మిక ఉపాధ్యక్షుడు షేక్ గౌస్ అన్నారు. సోమవారం ప్రకటనలలో వైసిపి చర్యలను తప్పుపట్టారు. వైసీపీ ప్రభుత్వానికి పోయే రోజులు దగ్గరపడ్డాయన్నారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వ హయాంలో కూడా కార్మికుల మీద ఎంత దౌర్జన్యం జరగలేదన్నారు. దుర్మార్గమైన అరెస్టులతో కార్మికుల నోరు నొక్కాలనుకుంటే జగన్మోహన్ రెడ్డి తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అంగన్వాడీల వర్కర్లు అర్ధరాత్రి అరెస్ట్ చేయడం పట్ల తీవ్రంగా ఖండించారు. అంగన్వాడి వర్కర్లపై వైసీపీ ప్రభుత్వ వైఖరిని తీవ్రంగాదుయబట్టారు. అంగన్వాడీ వర్కర్లు కొన్ని ముఖ్యమైన డిమాండ్లు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరుతున్నారు. న్యాయపరమైనటు వంటి డిమాండ్ ను ఈరోజు దేశ రాష్ట్రాలలో నిత్యవసర వస్తువులు ధరలు పెరిగి ఉండటం వల్ల వారు డిమాండ్ చేయటం జరిగిందన్నారు.దానికి తదుక అనుగుణంగా వారికి జీతాలు పెంచాలని వారిపై ప్రత్యేకంగా తయారు చేసిన యాప్‌లను తొలగించాలని వారి న్యాయమైన కోరికలను తక్షణమే పరిష్కారం చేయాలని వారు ఒక ప్రకటనలో కోరారన్నారు. రాబోవు సార్వత్రిక ఎన్నికలలో వారు డిమాండ్ లను నెరవేర్చకపోతే తగిన శాస్తి జరుగుతుందని హెచ్చరించారు.

# జగనన్నకు చెబుదాంకు 108 ఫిర్యాదులు



నరసరావుపేట మేజర్‌న్యూస్

"జగనన్నకు చెబుదాం" స్పందన కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా 108 ఫిర్యాదులు వచ్చాయి. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో జిల్లా అధికారులంతా హాజరయ్యారు, జిల్లా నలుమూలల నుంచి పలువురు అర్జీదారులు తమ విన్నపాన్ని దినతల రూపంలో సమర్పించారు. జిల్లా నలుమూలల నుంచి తరలి వచ్చిన అర్జీదారుల్లో 108 ఫిర్యాదులు అందినట్లు జిల్లా కలెక్టరేట్ సిబ్బంది తెలిపారు, అర్జీదారులు తమ వినతులను జిల్లా జాయింట్ కలెక్టర్‌కు అందించి తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు.

అర్జీదారులు సుదూర ప్రాంతాల నుంచి రావడంతో, వారికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పల్నాడు జిల్లా వారి సహకారంతో ఉచిత అన్నదానాన్ని కార్యక్రమాన్ని నిర్వహించారు, వారిని కలెక్టరేట్ సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరేట్ సిబ్బంది, జిల్లాలోని అన్ని శాఖల అధికారులు "జగనన్నకు చెబుదాం"కు హాజరయ్యారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి:కలెక్టర్



నరసరావుపేట మేజర్‌న్యూస్

జనవరి 26న నిర్వహించబోయే భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ లోతేటి శివ శంకర్ ప అధికారులను ఆదేశించారు. స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ అవసరమైన ఏర్పాట్లను చేయాలన్నారు. గత గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నామని అదే తరహాలో అధికారులు వారికి కేటాయించిన విధులను సమన్వయంతో నిర్వహిస్తూ విజయవంతం చేయాలని తెలిపారు. స్టేడియంలో నిర్వహించే పోలీస్‌పెరేడ్‌ను సిద్ధం చేయడంతో పాటు పోలీస్ బ్యాండ్, జెండా ఆవిష్కరణ వేదిక, బందోబస్తు, తదితర అంశాలకు తగిన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు. జిల్లా విద్యాశాఖ అధికారి సాంస్కృతిక కార్యక్రమాలకు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వ్యవసాయ, హార్టికల్చర్, మత్స్య, మార్కెటింగ్, డ్వామా, పీఆర్, డీపీవో, హౌసింగ్, టిడ్కో, పుడా, విద్య, డీఆర్డీఏ, మెప్మా, ఆర్డబ్ల్యూఎస్, ఐసీడీఎస్, హెల్త్ తదితర శాఖలు సమన్వయంతో ప్రభుత్వపథకాలు ప్రతిబింబించేలా శకటాలు, స్టాల్స్ ఏర్పాట్లకు ప్రణాళిక ప్రకారం రూపొందించి సిద్ధం చేయాలన్నారు. మెరిటోరియస్ సర్టిఫికెట్ల కోసం 24 సాయంత్రం లోపు ఆయా శాఖలకు సంబంధించి పేర్లను జిల్లా రెవెన్యూ అధికారికి పంపించాలన్నారు. అవార్డు గ్రహీతలు సాధించిన పనితనం గురించి సంక్షిప్తంగా తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు. మైదానం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు స్పష్టం చేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకలు సమయంలో ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా చూడాలని పోలీసు అధికారులు సూచించారు. సమావేశంలో వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# నవోదయం వాహనాల పంపిణీ



నరసరావుపేట మేజర్ న్యూస్

గతంలో జరిగిన నవోదయం కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులలో 4గురు లబ్ధిదారులకు జగన్ అన్న బడుగు వికాసం కింద మంజూరైన నాలుగు వాహనాలను జిల్లా కలెక్టర్ శివశంకర్ పంపిణీ చేశారు. సోమవారం నరసరావుపేట కలెక్టర్ కార్యాలయంలో లబ్ధిదారులైన(1) తురక ఏసురత్నం అచ్చంపేట మండలం 9,3లక్స్ విలువ కాలిగిన ట్రాన్సపోట్ వెహికల్ ను (2) దేగల రాజేష్ రెంటచింతల మండలం 3,64 లక్స్ విలువ కాలిగిన ఎలక్ట్రికల్ ఆటోను (3) డాకోరి యాకోబు రెంటచింతల మండలం 3,64లక్స్ విలువ కాలిగిన ఎలక్ట్రికల్ ఆటోను (4) నవ్వూరి దుర్గాఅశోక్ చిలకలూరిపేట మండలం వారికి 11.8 లక్స్ విలువ కాలిగిన కారును అందజేశారు. ఒకొక లబ్ధిదారునికి 45శాతం సబ్సిడీతో ఈ వాహనం లభించనుంది. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా అదికారులు డిస్టిక్ ఇండస్ట్రియల్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు పిడిఆర్‌డిఏ బాలు నాయక్, నవోదయం నోడల్ ఆఫీసర్ సంజీవరావు పాల్గొన్నారు.

# రామాలయ పూజలో రావు సుబ్రమణ్యం



యడ్లపాడు, మేజర్‌న్యూస్

మండల కేంద్రమైన యడ్లపాడు రామాలయంలో సోమవారం బిజెపి నాయకులు వేగేశ్న అంజిరాజు ఆధ్వర్యంలో సీతారాముల విగ్రహాలు ప్రతిష్ఠ సందర్భంగా పూజ కార్యక్రమం జరిగింది. ఈ రామాలయంలో జరిగిన పూజా కార్యక్రమాలలో నవతరం పార్టీ జాతీయ అధ్యక్షుడు రావుసుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు మల్లెల శివనాగేశ్వరరావు, పి పూర్ణ చంద్రరావు, పల్నాడు జిల్లా బీజేపీ అధ్యక్షులు ఆలోకం సుధాకర్, పి రవి శంకర్, టి జయరామిరెడ్డి, రంజిత్, గోరంట్ల సత్య నారాయణ, పరంకుశం శ్రీనివాసరావు, గౌస్, మహేష్ పాల్గొని రావుసుబ్రహ్మణ్యంను పలకరించారు. ఆలయ కమిటీముఖ్యులు అడ్డగాళ్ల చలపతి రావు, ఆలపాటి వెంకట్రావు, గోల్డ్ సిల్వర్ మర్చంట్స్ అసోసియేషన్ నేతలు రాచుమల్లు బదరి నారాయణ మూర్తి, కొత్త కృష్ణ, బింగి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# అంగన్వాడీలో బాలింతలకు పౌష్టిక ఆహారాన్ని అందజేసిన కౌన్సిలర్ మౌలాలి



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్:

పట్టణంలోని పదో వార్డులో అంగన్వాడి టీచర్లు ఆయాలు విధులకు హాజరయ్యారు. వైసిపి ఇన్చార్జి రాజేష్ నాయుడు ఆదేశాల మేరకు 10 వ వార్డు కౌన్సిలర్ మౌలాలి అంగన్వాడి టీచర్లకు విధులకు హాజరు కావలసిందిగా కోరడంతో వారు విధులకు హాజరై బాలింతలకు పౌష్టికాహారాన్ని కౌన్సిలర్ మౌలాలి చేతుల మీదగా అందజేయించారు.

## పిడుగు సుజాత పార్ధివ దేహానికి నివాళులర్పించిన మాజీ మంత్రి పుల్లారావు




చిలకలూరిపేట ,మేజర్‌న్యూస్
పట్టణంలో 33వ వార్డు కి చెందిన పిడుగు సుజాత మృతి చెందారు వారి పార్ధివదేహాన్ని సందర్శించి నివాళి అర్పించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, చిలకలూరిపేట మండల అధ్యక్షులు జవ్వాజి మదన్, నాదెండ్ల మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ మరియు పట్టణ నాయకులు,వార్డు నాయకులు పాల్గొన్నారు.

## ఒంటిపులి ఆదిశేషు కుటుంబాన్ని పరామర్శించిన మల్లెల రాజేష్‌నాయుడు 10వేల ఆర్థికసాయం



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్
పట్టణంలోని 17వ వార్డు వడ్డెర కాలనీకి చెందిన ఒంటి పులి ఆదిశేషు ఇటీవల ఆనారోగ్యంతో మృతిచెందారు. సమాచారం తెలుసుకున్న వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు ఆదిశేషు కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. రాజేష్‌నాయుడు ఆదేశాల మేరకు సోమవారం పార్టీ నాయకులు ఆది శేషు కుటుంబ సభ్యులకు రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు గుంజి వీరాంజనేయులు, నాయకులు తన్నీరు శివ, కుంచాల అంకమ్మరావు, తన్నీరు పెద్దబ్బాయి, జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు గుంజి బాజి తదితరులు పాల్గొన్నారు.

## అన్నార్తుల ఆకలి తీరుస్తూ ఆదర్శంగా నిలుస్తున్న మల్లెల రాజేష్‌నాయుడు



చిలకలూరిపేట ,మేజర్‌న్యూస్
ఆపదంటూ వచ్చినవారిని ఆదుకోవడమే కాదు .అన్నార్తుల ఆకలి తీరుస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు. చిలకలూరిపేట పట్టణంలోని అడ్డరోడ్డు సెంటర్‌లో సుభానినగర్ వద్ద మల్లెల ఏర్పాటు చేసిన జగనన్న ఉచిత భోజన క్యాంటీన్ ఎంతోమంది పేద, నిరుపేదలు, కార్మికులు, నిరాశ్రయులు, వృద్ధులు, వివిధ పనులమీద వచ్చినవారి ఆకలి తీరుస్తోంది. ప్రతిరోజు మధ్యాహ్నం ఏర్పాటు చేస్తున్న ఈ ఉచిత భోజన క్యాంటీన్‌లో వందలాదిమంది నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని స్వీకరిస్తూ మల్లెల రాజేష్‌నాయుడు సేవాభావానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు. షేక్ బుడే, పటాన్ ఖాదర్ బాషా, జానీ, కాశిర్, అబ్దుల్ భాష, షుకురు, మైక్ సెట్ బుడే, అమానుల్ల, పటాన్ సుభాని ఖాన్, పట్నం అలీ, షేక్ పండు, గుంటూరు బాజీ పలువురు సోమవారం సేవలు అందించారు.

# ఎమ్,ఎల్,ఆర్ ఓవర్సీస్ కన్సల్టెన్సీ వెబ్ సైట్ ఆవిష్కరణ

## జిల్లా జాయింట్ కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్




నరసరావుపేట, మేజర్‌న్యూస్
పల్నాడు జిల్లా నరసరావుపేటలోని జిల్లా డా బీఆర్ అంబేద్కర్ స్పందన హాల్ నందు పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ఎం ఎల్క అర్ వెబ్ సైట్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఏ, శ్యాంప్రసాద్ మాట్లాడుతూ పల్నాడు జిల్లా రొంపిచర్ల గ్రామానికి చెందిన యువకులు ఎం ఎల్ ఆర్ ఓవర్సీస్ కన్సల్టెన్సీ ని హైదరాబాదు నడిబొడ్డున ఏర్పాటు చేయడం చాలా సంతోషించదగ్గ విషయమని ఈ యొక్క ఓవర్సీస్ కన్సల్టెన్సీ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో చదువుకునేటువంటి విద్యార్థులు ఉన్నత విదేశాలలో విద్య అభ్యసించడం కోసం తోడ్పాటు అందించడం కోసం కన్సల్టెన్సీ ముఖ్య ఉద్దేశమని రానున్న రోజుల్లో ఇతర దేశాలలో విద్యార్థులు మంచి విద్యను అభ్యసించి ఉన్నత స్థానాలలో ముందుకెళ్లి పల్నాడు జిల్లాకి మరింత గొప్ప పేరుని తీసుకురావాలని అదేవిధంగా రానున్న డిజిటల్ ప్రపంచం లో ముందుకు సాగాలంటే డిజిటల్ గా ప్రతి ఒక్క విద్యార్థి ఉండాలని డిజిటల్ ప్రపంచంలో మరింత ముందుకి సాగుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి విద్యార్థులకు మంచి తోడ్పాటును అందించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్, కే, రామాంజనేయులు , కే సతీష్ , వి, లెనిన్ బాబు పాల్గొన్నారు.





## పాత చెక్కు బుక్కులు ధ్వంసం

నరసరావుపేట, మేజర్‌న్యూస్
పల్నాడు జిల్లా ఖజానా శాఖ లో కాలం చెల్లిన చెక్కుబుక్కులను సోమవారం నరసరావుపేట సబ్ ట్రెజరీ కార్యాలయం వద్ద ధ్వంసం చేశారు. 2018 నుంచి సి ఎఫ్ ఎం ఎస్ అమలు చేస్తున్న నేపథ్యం లో జీవో నెంబర్ 135 ప్రకారం ఐదు సంవత్సరాలకు పూర్వం శాఖ కార్యాలయంలో ఉన్న చెక్కులను కాల్చివేసినట్లు పల్నాడు జిల్లా ఖజానాధికారి వి స్వామినాథన్ తెలిపారు. జిల్లాలో ఉన్న తొమ్మిది సప్తగిరి కార్యాలయాల్లో ఉన్న ఈ తరహా చెక్కులన్నిటిని చించి కాల్చి వేసినట్లు తెలిపారు. అసిస్టెంట్ ట్రెజరీ అధికారి, సిబ్బంది పాల్గొన్నారు.

## 43వ రోజుకు చేరిన అంగన్వాడీ సమ్మె

చిలకలూరిపేట, మేజర్ న్యూస్
అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలు చేస్తున్న నిరవధిక నిరసన దీక్షలు సోమవారం నాటికి 43వ రోజుకి చేరాయి. ఈ సందర్భంగా జగనన్నకు చెప్పుకుందాం కార్యక్రమంలో భాగంగా విజయవాడ వెళ్లిన అంగన్వాడీలను, సిఐటియు నాయకులు అక్రమ అరెస్టులు చేశారని, వారిని వెంటనే విడుదల చేసి న్యాయమైన అంగన్వాడీల కోరికలను వెంటనే ఆమోదించాలని సిఐటియు మండల కన్వీనర్ పేరుబోయిన వెంకటేశ్వర్లు అన్నారు. సాయంత్రం 5 గంటలకు స్థానిక పండరీపురం రెండో లైన్లో గల సిఐటియు కార్యాలయము వద్ద నుంచి ఎన్నార్టీ సెంటర్ లో గల అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో పట్టణ రైతు సంఘం నాయకులు సాతులూరి లూథర్, అంగన్వాడి యూనియ న్ అధ్యక్షురాలు జి. సావిత్రి, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## మంగ్లీబాయి మృతికి సంతాపం తెలిపిన మల్లెల



చిలకలూరిపేట , మేజర్‌న్యూస్
పట్టణంలోని 34వ వార్డు సుగాలికాలనీకి చెందిన రమావత్ సక్రియా నాయక్ భార్య మంగ్లీబాయి అనారోగ్య కారణాలతో మృతిచెందారు. వార్డులోని వైఎస్సార్‌సీపీ నాయకులు ఈ విషయాన్ని పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు దృష్టికి తీసుకెళ్లడంతో స్పందిచిన రాజేష్ నాయుడు మంగ్లీబాయి మృతికి సంతాపం తెలి పారు. ఆమె కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. రాజేష్‌నాయుడు ఆదేశాల మేరకు పార్టీ నాయకులు మల్లెల కోటేశ్వరరావు సోమవారం మంగ్లీబాయి నివాసగృహం వద్దకు వెళ్లి ఆమె పార్థివ దేహాన్ని సందర్శించి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులకు రూ.10,000ల ఆర్థికసాయం అందజేశారు. వార్డు కౌన్సిలర్ కోట్యానాయక్, నాయకులు మంత్రు నాయక్ , జరపల శ్రీను నాయక్, ఎస్సీ సెల్ అధ్యక్షులు అల్లడి ఆదిబాబు, గొల్లపూడి శ్రీను నాయక్, బి వెంకట్ నాయక్, బి వెంకట్ నాయక్, వార్డు ప్రెసిడెంట్ జక్రియ నాయక్, రమావత్ శ్రీను నాయక్, నాగు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రాముని ప్రాణ ప్రతిష్ట మహోత్సవం

మాచవరం, మేజర్‌న్యూస్
అయోధ్యలో శ్రీ శ్రీ రాముని ప్రాణ ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా?? మాచవరం మండలం చెన్నాయి పాలెంగ్రామంలో శ్రీరాముని ఊరేగింపు కార్యక్రమం అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ గ్రామ సర్పంచి వట్టరాంరెడ్డి దంపతులు గేదె పే రెడ్డి దంపతులు పూజా కార్యక్రమం పాల్గొని సీతారాముల కళ్యాణం జరిపించారు కార్యక్రమానికి గ్రామ ప్రజలు అందరు పాల్గొన్నభక్తులు పాల్గొన్నారు.



# భూగోళశాస్త్రం

## APPSC, TSPSC

### గ్రూప్-1, 2, జె.ఎల్., డి.ఎల్., నెట్, స్లెట్

**1. వ్యాపార పవనములకు సంబంధించి క్రింది అంశాలను పరిశీలింపుము.**
ఎ. ఇది అత్యధిక వర్షపాతాన్ని కలుగజేసే పవనాలు.
వి. అత్యంత వేగంగా, స్థిరంగా వీచే పవనాలు.
సి. ఖండాల తూర్పు వైపున మాత్రమే వర్షాన్ని ఇచ్చి, పశ్చిమం వైపున వర్షాన్ని ఇవ్వలేవు.
డి. మహాసముద్ర ప్రవాహాలకు, పూర్వకాలంలో వ్యాపారాభివృద్ధికి ఈ పవనాలే కారణం
పైన తెలిపిన వాటిలో నిజమైన వాటిని గుర్తింపుము.
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ, బి, సి, డి

**2. క్రింది వాటిని జతపరుచుము**
1. ఫోయన్ ఎ. రెడ్ డస్ట్ స్టార్మ్స్
2. చినూగ్ బి. జోండా
3. శాంతా అనా సి. హిమభక్షకి
4. సిరోకో డి. శీతాకాల దుప్పటి
1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3. 1-సి, 2-డి, 3-బి, 4-ఎ
4. 1-డి, 2-బి, 3-ఎ, 4-సి

**3. పవన వేగాన్ని దేనితో కొలుస్తారు?**
ఎ. ఎనిమో మీటర్ బి. బిఫార్ట్ స్కేల్
సి. బారో మీటర్ డి. రోసిఫెరల్‌స్కేల్
1.ఎ మాత్రమే 2. బి మాత్రమే
3. ఎ మరియు బి 4. సి మరియు డి

**4. పశ్చిమ పవనాలకు సంబంధించి సరైన అంశాలను ఎంచుకొనుము**
ఎ. దక్షిణార్ధ గోళంలో అత్యంత స్థిరంగా,వేగంగా వీస్తూ ఉంటాయి.
బి. ఖండాల పశ్చిమ ప్రాంతాల్లోనే వర్షాన్ని ఇచ్చి తూర్పు ప్రాంతాల్లో ఇవ్వలేవు.
సి. మధ్యధరా సముద్ర ఉత్తరతీర ప్రాంతానికి వర్షపాతాన్ని ఇచ్చే ముఖ్యమైన పవనాలు.
డి. వీటినే ప్రతివ్యాపార పవనాలు అంటారు.
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ, బి, సి, డి

**5. క్రింది వాటిని పరిశీలింపుము**
ప్రతిపాదన (ఎ) – భూమికి క్షితిజ సమాంతరంగా వీచే వాయు అణువుల సమూహమే పవనం.
కారణం (ఆర్) – పవనానికి ఉష్ణశక్తిలో వ్యత్యాసం మరియు కోరియాలిస్ ప్రభావం కారణం అవుతున్నాయి.
1. ఎ మరియు ఆర్ రెండూ సరైనవే మరియు (ఎ) కి (ఆర్) సరైన వివరణ
2. ఎ మరియు ఆర్ రెండూ సరైనవే మరియు ఎ కి ఆర్ సరైన వివరణ కాదు.
3. (ఎ) నిజమైనది కాని (ఆర్) నిజమైనది కాదు.
4. (ఎ) నిజమైనది కాదు కాని (ఆర్) నిజమైనది.

6. క్రింది వాటిని జతపరుచుము
1. 40°ల దక్షిణ అక్షాంశము ఎ. బలోపేతమైనవి
2. 50°ల దక్షిణ అక్షాంశము బి. విధ్వంసకరమైనవి
3. 60°ల దక్షిణ అక్షాంశాలు సి. గర్జించేవి.
1. 1-ఎ, 2-బి, 3-సి 2. 1-సి,2-ఎ,3-బి
3. 1-బి,2-సి,3-ఎ 4. 1-సి,2-బి,3-ఎ

**7. బ్లిజార్డులు అంటే ఏమిటి?**
ఎ. సహారాలో వేగంగా వీచే వేడిగాలులు
బి. ఆస్ట్రేలియా వేగంగా వీచే వేడిగాలులు
సి. ధృవప్రాంతాలలో వీచే వేగవంతమైన శీతల పవనాలు
డి. చైనా లేదా కరేబియన్ సముద్రంలోని చక్రవాత తుఫానులు
1. ఎ మాత్రమే 2. బి మరియు సి
3. సి మాత్రమే 4. సి మరియు డి

**8. క్రింది వాటిని జతపరుచుము**
1. మిస్ట్రల్ ఎ. ఫ్రాన్స్
2. బోరా బి. యుగోస్లేవియా
3. బెర్గ్స్ సి. దక్షిణాఫ్రికా
4. బ్లిజార్డ్స్ డి. అంటార్కిటికా
1. 1-డి, 2-బి, 3-సి,4-ఎ
2. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3. 1-సి, 2-డి, 3-బి, 4-ఎ
4. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి

**9. క్రింది వాటిని పరిశీలింపుము**
ప్రతిపాదన (ఎ) – పశ్చిమ పవనాలు ఖండానికి పశ్చిమవైపున అధిక వర్షాన్ని కలుగజేస్తాయి.
కారణం (ఆర్) – పశ్చిమ పవనాల వలన శీతల ఎడారులు ఏర్పడి ఉన్నాయి.
1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవి. (ఎ)కి (ఆర్) సరియైన వివరణ.
2. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ కాదు.
3. (ఎ) నిజమైనది (ఆర్) నిజమైనది కాదు.
4. (ఎ) నిజమైనది కాదు, (ఆర్) నిజమైనది.

**10. పవనాలు ఏర్పడడానికి ప్రధాన కారణం**
ఎ. ఉష్ణోగ్రతా వ్యత్యాసం బి. భూ భ్రమణం
సి. పీడన ప్రవణత డి.సముద్ర ప్రవాహాలు
1. ఎ మరియు బి 2. బి మాత్రమే
3. బి మరియు సి 4. డి మాత్రమే

**11. క్రింది వాటిని జతపరుచుము**
1. లూ ఎ. పశ్చిమ ఆసియా




# పవనములు

2. నార్వెస్టర్లు బి. సహారా ఎడారి
3. హర్మటన్ సి. న్యూజిలాండ్
4. ఫిమూన్ డి. భారతదేశ వాయువ్యం
1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2. 1-సి, 2-డి, 3-బి, 4-ఎ
3. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
4. 1-బి, 2-సి, 3-డి, 4-ఎ

**12. ఋతుపవనాలు ఏర్పడటానికి ప్రధాన కారణం**
ఎ. భూమి నీరు భిన్న రీతులలో ఉష్ణాన్ని గ్రహించడం, చల్లబడడం
బి. సూర్యునిలో జనించే శక్తి వలన
సి. ఎగువ ట్రోపో ఆవరణంలో వీచే జెట్ వాయు ప్రవాహాలు.
డి. విశ్వాంతరాళంలోకి వెళ్ళే సూర్య కిరణాల వల్ల
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ మరియు సి 4. ఎ,బి,సి మరియు డి

**13. క్రింది వాటిని పరిశీలింపుము**
ప్రతిపాదన (ఎ) – ఉష్ణ ఎడారులు ఏర్పడడానికి ప్రధాన కారణం
కారణం (ఆర్) – వ్యాపార పవనాలు తూర్పు భాగంలో వర్షపాతం ఇచ్చి పశ్చిమ భాగంలో ఇవ్వకపోవడం వలన.
1. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఏ)కు (ఆర్) సరైన వివరణ
2. (ఎ) నిజమైనది కాని (ఆర్) నిజమైనది కాదు.
3. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే, కాని (ఏ)కు (ఆర్) సరైన వివరణ కాదు.
4. (ఎ) నిజమైనది కాదు కాని (ఆర్) నిజమైనది.

**14. పవనాల వేగం మరియు దిశకి ప్రభావితం అయ్యే అంశాలు**
ఎ. కోరియాలిస్ ప్రభావం
బి. ఘర్షణా బలాలు సి. ఖండాంతరపు అంచులు
డి. పీడన ప్రవణతా బలాలు.
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ, బి, సి, డి

**15. క్రింది వాటిని జతపరుచుము**
1. సిరాకో ఎ. దక్షిణ యూరప్
2. శాంతా అనా బి. దక్షిణ కాలిఫోర్నియా
3. చినూక్ సి. కెనడా
4. ఫోయాన్ డి. స్విట్జర్లాండ్
1. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
2. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
3. 1-సి, 2-డి, 3-బి, 4-ఎ
4. 1-ఎ, 2-డి, 3-బి, 4-సి

**16. ధృవ పవనాలకు సంబంధించి సరైన ప్రవచనాలను పరిశీలింపుము**
ఎ. ఇవి అధిక భాష్పీభవనము కలుగజేయవు
బి. ఈ పవనాల వలన భయంకరమైన తుఫానులు తరచుగా వస్తాయి
సి. వీటి వేగం, స్థిరత్వం తక్కువ
డి. ఇవి కోరియాలిస్ ప్రభావం వలన వీస్తాయి.
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ, బి, సి, డి

**17. ఉత్తరార్ధగోళంలో పశ్చిమ పవనాల వేగం తక్కువగా ఉండటానికి కారణం**
ఎ. బలహీనమైన పీడన ప్రవణత
బి. అల్ప ఉష్ణ వ్యత్యాసం
సి. సముద్రాలు, ఖండాల ఏకాంతర విస్తరణ
డి. కోరియాలిస్ ప్రభావం వలన
1. ఎ మాత్రమే 2. ఎ మరియు సి
3. సి మాత్రమే 4. సి మరియు డి

**18. పాంపెరో అనే దానికి సరైన అంశాన్ని ఎంచుకోండి?**
1. అర్జెంటీనా, ఉరుగ్వేలలో వీచే శీతల పవనం
2. అవగ్నే పీఠభూమి రైన్‌లోయ గుండా వీచే చల్లని పొడిగాలులు
3. పశ్చిమ పనామా తీరంలో వర్షపాతాన్నిచ్చే తాడి పవనం.
4.ఎగువ అక్షాంశాలలో మంచుతో కూడిన అతిశీతల గాలులు.

**19. ప్రతి పవనానికి ఏయే లక్షణాలు ఉంటాయి?**
ఎ. వేగం బి. దిశ
సి. పీడనం డి. శూన్యం
1. ఎ మాత్రమే 2. ఎ మరియు బి
3. బి మరియు సి 4. ఎ,బి,సి మరియు డి

**20. క్రింది వాటిని జతపరుచుము**
1. అర్జెంటీనా ఎ. జోండా
2. జపాన్ బి. యమో
3. ఈజిప్ట్ సి. ఖంసిన్
4. ఆస్ట్రేలియా డి. బ్రిక్ ఫిల్డర్స్
1. 1-సి, 2-డి, 3-బి, 4-ఎ
2. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3. 1-బి, 2-డి, 3-ఎ, 4-సి
4. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి

**21. క్రింది వాటిని పరిశీలింపుము**
ప్రతిపాదన (ఎ) – భారతదేశం ఋతుపవన దేశంగా మారడానికి ప్రధాన అంశం
కారణం (ఆర్) – మూడు వైపుల సముద్రం కలిగి ఉండడం.
1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవి. (ఎ)కి (ఆర్) సరియైన వివరణ.
2. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ కాదు.
3. (ఎ) నిజమైనది (ఆర్) నిజమైనది కాదు.
4. (ఎ) నిజమైనది కాదు, (ఆర్) నిజమైనది.

**22. శీతాకాలంలో అమెరికా సంయుక్త రాష్ట్రాలలో చినూక్ పవనాలకు కారణం ఏమిటి?**
1. రాఖీ పర్వతాల పశ్చిమ సానువుల్లో కిందికి దిగుతున్న గాలి.
2.రాఖీ పర్వతాల తూర్పు సానువుల్లో పైకి పోతున్న గాలి
3. రాఖీ పర్వతాల తూర్పు సానువుల్లో కిందకి దిగుతున్న గాలి.
4. రాఖీ పర్వతాల పశ్చిమ సానువుల్లో పైకి పోతున్న గాలి.

**23. బ్యూరాన్ అనే శీతల పవనాలకు సరైన అంశాన్ని పరిశీలింపుము.**
1. దక్షిణ స్పెయిన్‌లో ఉత్తర దిశనుండి వీచే శీతల పవనాలు.
2. సైబీరియాలో తూర్పుదిశ నుండి వీచే అతిశీతల గాలులు
3. రష్యా టండ్రాల నుండి వీచే శీతల గాలులు
4. ఫ్రాన్స్‌లో శీతాకాలంలో వీచే పవనాలు.

**24. క్రింది వాటిని జతపరుచుము**
1. వ్యాపార పవనాలు ఎ. తూర్పు పవనాలు
2. పశ్చిమ పవనాలు బి. సరస్సు సమీరాలు
3. ధృవ పవనాలు సి. సహారా ఎడారి
4. గౌణ పవనాలు డి. గోబీ ఎడారి
1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3. 1-డి, 2-బి, 3-ఎ, 4-సి
4. 1-సి, 2-డి, 3-ఎ, 4-బి

**25. క్రింది వాటిని పరిశీలింపుము**
ప్రతిపాదన (ఎ) – ఢిల్లీ, హైదరాబాద్ లాంటి ప్రాంతాలతో పోలిస్తే ముంబై, చెన్నై ప్రజలు అసౌకర్యంగా ఉండడానికి కారణం
కారణం(ఆర్) – భూమిపై నుండి సముద్రం వైపు పవనాలు వీయడం వలన.
1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవి. (ఎ)కి (ఆర్) సరియైన వివరణ.
2. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ కాదు.
3. (ఎ) నిజమైనది (ఆర్) నిజమైనది కాదు.
4. (ఎ) నిజమైనది కాదు, (ఆర్) నిజమైనది.

**26. 'లూ' అనే పవనం ఎక్కడ వీస్తుంది?**
ఎ. థార్ ఎడారి బి. రాజస్థాన్
సి. భారతదేశ వాయువ్య ప్రాంతం
1. ఎ మాత్రమే 2. ఎ మరియు సి
3. ఎ మరియు బి 4. ఎ,బి మరియు సి

**27. ఢిల్లీ, హైదరాబాద్‌లతో పోలిస్తే ముంబాయి, చెన్నై లాంటి తీర ప్రాంతాలలో వాతావరణం చల్లగా, ఆహ్లాదకరంగా ఉండటానికి కారణం**
1. భూ పవనాలు 2. జల పవనాలు
3. వ్యాపార పవనాలు 4.పశ్చిమ పవనాలు

**28. 'మాన్‌సూన్' అనే పదం ఏ భాష పదం నుండి ఆవిర్భవించింది?**
1. గ్రీకు 2. అరబిక్ 3. ఆంగ్ల 4. మౌసమ్

**29. దాక్టర్ పవనాలు అని వేటిని పిలుస్తారు?**
1. హర్మటన్ 2. శాంతా అనా
3. చినూక్ 4. ఫోయన్

**30. పంటలకు తీవ్రమైన హాని కలిగిస్తున్న పవనాలు**
1. పాంపెరో – బెర్గ్స్ 2. బ్లిజార్డ్స్ – బెర్గ్స్
3. బ్యూరాన్ – పుర్గా 4. మిస్ట్రల్ – బోరా

**జవాబులు :** 1)4, 2)2, 3)3, 4)4, 5)1, 6)2, 7)3, 8)4, 9)1, 10)2, 11)3, 12)3, 13)1, 14)4, 15)2, 16)3, 17)3, 18)1, 19)2, 20)4, 21)1, 22)3, 23)2, 24)4, 25)1, 26)4, 27)2, 28)3, 29)1, 30)4



పాదం సుధాకర్
ఫ్యాకల్టీ, హైదరాబాద్.

## ఎర్రవాగు పొలాలకు పట్టాల కోసం జేసీకి వినతిపత్రం



పిడుగురాళ్ల రూరల్ మేజర్‌న్యూస్

పట్టణ శివారులో గల ఎర్రవాగు పోరంబోకు డి నెంబర్ 309/2ఎ లో భూములు సాగు చేసుకుంటున్న సన్న, చిన్న కారు రైతులకు వెంటనే పట్టాలు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపూరి గోపాలరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భూములకు పట్టాలు ఇవ్వాలని కోరుతూ రైతు సంఘం ఆధ్వర్యంలో స్పందన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్‌కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గోపాలరావు మాట్లాడుతూ 42 సంవత్సరాలుగా దాదాపు 40 మంది సన్న చిన్న కారు రైతులు. ఈ భూములు సాగు చేసుకుంటూ కుటుంబాలు గడుపుకుంటున్నారు. వీరంతా బీసీ, ఎస్టీ సామాజిక వర్గాలకు చెందిన పేద రైతులు, రెక్కల కష్టంపై ఆధారపడి సాగు చేసు కుంటూ జీవనం సాగిస్తున్నారు. స్థానిక ఒక రియల్‌ఎస్టేట్ యజ మాని ఈ పొలాల్లో రోడ్డు వేసేందుకు ప్రయత్నం చేస్తూ వీరు పొట్ట కొట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పొలాల్లో గుండా రోడ్డు వేస్తున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకో వాలని, ఏళ్ల తరబడి సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలిచ్చి న్యాయం చేయవలసిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు సంపత్ వెంకటకృష్ణ, వడితే వశ్రాం నాయక్, మూడావత్ లక్ష్మానాయక్, సంపతి శీను పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వం ఇంటికెళ్తేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

### మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్:



వైసీపీ ప్రభుత్వం ఇంటికెళ్తేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని మాజీ మంత్రి కన్నా లక్ష్మీ నారాయణ అన్నారు. సోమవారం సత్తెనపల్లి పట్టణంలోని "కన్నా" క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఐదేళ్లలో ఆదాయం పెరగలేదు.. ఉద్యోగాలు రాలేదు... వైసీపీ ప్రభుత్వం వచ్చాక బాదుడే... బాదుడని లక్ష్మీనారాయణ విమ ర్శించారు. ఈ ప్రభుత్వంలో ఆర్టీసీ ఛార్జీలు పెంచారు.. కరెంట్ ఛార్జీలు పెంచారు...చెత్తపై పన్ను వేసిన చెత్త ముఖ్యమంత్రిగా జగన్ చరిత్రలో నిలిచిపోతారన్నారు. టీడీపీ ఐదేళ్లపాటు పైసా కూడా కరెంట్ ఛార్జీలు పెంచలేదు. వివిధ పేర్లు పెట్టి కరెంట్ ఛార్జీలు పెంచిన గొప్ప ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం. పంట కాలువల్లో నీళ్లకు బదులు రైతుల కన్నీళ్లు పారుతున్నాయి. ఉపాధి కోసం బయట ఊళ్లకు వెళ్లి బతకాల్సి వస్తుంది. బడుగు, బలహీనవర్గాలు వైసీపీ నేతల వేధింపులతో ఎస్సీలు ఆత్మహత్య చేసుకుంటున్నారు. కబ్జా చేసినవారికే న్యాయం చేసే ప్రభుత్వం ఇది.. భూరక్షణ చట్టం అమల్లోకి వస్తే మీ భూములు గోవిందా.. గోవిందా.. అంటూ కన్నా లక్ష్మీనారాయణ విమర్శలు చేశారు.

## 24న ఏపీ బంద్‌కు విపక్షాల పిలుపు

అమరావతి, మేజర్‌న్యూస్:

అంగన్‌వాడీలపై ప్రభుత్వ తీరుకు నిరసనగా ఈనెల 24న రాష్ట్ర వ్యాప్తంగా పిలుపునిచ్చినట్లు యూనియన్ నేతలు తెలిపారు. ఈ బందుకు అన్ని పార్టీల మద్దతు తెలిపినట్టు తెలిపారు. అంగన్ వాడీలను అరెస్ట్ చేయడం, ప్రభుత్వం అల్టిమేటంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న అంగన్వాడీలు 24న బంద్ చేయాలని పార్టీలు, కార్మిక సంఘాల నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. మరోవైపు ఇవాళ ఉదయం 10లోపు విధుల్లో చేరని వారిని తొలగించాలని ప్రభుత్వ ఆదేశించింది.ప్రభుత్వ నిర్ణయంపై అంగన్ వాడీల్లో మరింత ఆగ్రహం వ్యక్తమౌతోంది. ఈనెల 25నుంచి అంగన్ వాడీల భర్తీకి 26 నుంచి సచివాలయాల ద్వారా ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ చేనున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది.

# శరవేగంగా పిడుగురాళ్ల బైపాస్ నిర్మాణం





### పూర్తి కానున్న ఇనుప గడ్డర్ల ఏర్పాటు

పిడుగురాళ్ల, మేజర్‌న్యూస్

పిడుగురాళ్ల బైపాస్ నిర్మాణం ఓ కొలిక్కి వచ్చింది. కొద్ది రోజుల్లోనే పిడుగురాళ్ల బైపాస్ ప్రజలకు అందుబాటులోకి రానుంది. బైపాస్ నిర్మాణంలో కీలక భాగమైన రైలు ట్రాక్ పై బ్రిడ్జి నిర్మాణం తుది దశకు చేరుకుంది. మరో రెండు రోజుల్లో రైల్వే ట్రాక్ పై ఇనుప గడ్డర్ల ఏర్పాటు ప్రక్రియ పూర్తవునుంది. అనంతరం బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించిన పనులను గుత్తేదారు చేపట్టనున్నారు.

గత శనివారం నుండి రైల్వే ట్రాక్ పై ఇనుప గడ్డర్ల ను ఏర్పాటు చేస్తున్నారు. రోజుకి ఒక గడ్డర్ మాత్రమే ట్రాక్ పైన ఉన్న బ్రిడ్జిపై ఏర్పాటు చేస్తున్నారు. ప్రస్తుతానికి ఒకవైపు బ్రిడ్జి నిర్మాణ పనులను చేపట్టారు. రెండవ వైపు ట్రాక్ పై బ్రిడ్జి నిర్మాణ పనులను తదనంతరం చేపట్టనున్నట్లు తెలుస్తుంది. పిడుగురాళ్ల పట్టణానికి ప్రధాన సమస్య అయిన వాహనాల రద్దీని నిరోధించేందుకు నిర్మాణ తలపెట్టిన బైపాస్ పనులు గత కొంతకాలంగా అనేక అవరోధాలను దాటుకొని చివరి అంకానికి చేరుకున్నాయి. బైపాస్ నిర్మాణంలో కీలకమైన రైల్వే ట్రాక్ పై బ్రిడ్జి ఏర్పాటు అధిక కాలం సాగింది. దీనికి ప్రత్యేక కారణాలు ఉన్నాయి. ఏదిఏమైనాప్పటికీ కొద్ది రోజుల్లోనే బైపాస్ పై వాహనాల రాకపోకలకు మార్గం సుగమనం కానుంది.

గత శనివారం నుండి రోజుకు ఒకటి చొప్పున ఇనప గడ్డర్లను గుత్తేదారులు ఏర్పాటు చేస్తున్నారు. ఒకవైపు నిర్మించే ఈ బ్రిడ్జికి సంబంధించి ఆరుగడ్డర్లను ఏర్పాటు చేయనున్నారు. సుమారు గురువారంతో ఇనుప గడ్డర్ల ఏర్పాటు ప్రక్రియ పూర్తవునుంది. ఇనుప గడ్డర్లు ఏర్పాటు చేస్తే సమయంలో రైల్వే ట్రాక్ పై ఉన్న రైల్వే విద్యుత్తు లైన్లకు విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుతుంది. గడ్డర్ బ్రిడ్జిపై ఏర్పాటుచేసిన అనంతరం రైల్వే శాఖ అధికారులు రైల్వే లైనుకు మరల విద్యుత్తును పునరుద్ధరిస్తున్నారు. ఇలా ప్రతిరోజు ఒక ప్రత్యేక సమయాన్ని రైల్వే అధికారులు బైపాస్ నిర్మాణ గుత్తేదారులకు కల్పిస్తున్నారు. ఆ సమయంలో రైల్వే బ్రిడ్జి పై ఇనుప గడ్డర్ల ను ఏర్పాటు చేస్తున్నారు.

## స్పందన లేని స్పందన

### ప్రతిపక్షాలను సంప్రదించకుండా పోలింగ్ బూతుల మార్పు సరికాదు



నరసరావుపేట మేజర్‌న్యూస్

వైసీపీ ప్రభుత్వంలో ప్రజా సమస్యలను పరిష్కార స్పందన కార్యక్రమం పేపర్లకే పరిమితమైందని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ డాక్టర్ అరవింద బాబు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం స్పందన కార్యక్రమంలో ఫిర్యాదారులతో కలిసి కలెక్టర్ కార్యాలయం వద్ద మాట్లాడుతూ స్పందన కార్యక్రమంలో స్పందన లేదని స్పందనకు ప్రజా సమస్యలు వెల్లువలా వస్తున్న ఒక్క సమస్యను కూడా పరిష్కరించలేదని ప్రజా సమస్యలను పరిష్కరించలేని స్పందన కార్యక్రమం ఎందుకని నిలదీశారు. నాలుగు వారాలుగా స్పందన కార్యక్రమం నిలిపివేశారని ఈ రోజు పోలింగ్ బూత్‌ల మార్పు అంశం పై ఫిర్యాదు చేయడానికి వచ్చిన కలెక్టర్ లేకపోవడం బాధాకరమన్నారు. పల్లెటూర్లలో ప్రజల,ప్రతిపక్షాల అనుమతి లేకుండా పోలింగ్ బూతుల మార్పునకు కారణం చెప్పకుండా పోలింగ్ బూతులు మార్చడం వైసీపీ చేస్తున్న కుట్ర రాజకీయాల్లో భాగమని మండిపడ్డారు. పోలింగ్ బూతుల మార్పు ప్రక్రియను ఉపసంహరించుకోని యధావిధిగా పోలింగ్ బూతులు నిర్వహణ చేయకపోతే కోర్టుకు వెళ్లి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన అధికారుల పై చర్యలు తీసుకునేలా పోరాటం చేస్తామన్నారు. పట్టణంలో పారిశుద్ధ్యం సరిగ్గా లేదని మురుగునీరు రోడ్ల పై ప్రవహిస్తుందని ఎన్నిసార్లు స్పందనలో ఫిర్యాదు చేసిన కలెక్టర్ చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు. మున్సిపల్ కమిషనర్ను పారిశుధ్యం పై ప్రశ్నించగా నరసరావుపేటకు త్వరలో కొత్త కమిషనర్ వస్తాడని పారిశుద్ధ్యం పై నేను దృష్టి పెడితే నేను ట్రాన్స్ఫర్ అవుతానని సమాధానం చెబుతున్నారని వాపోయారు. మున్సిపల్ కమిషనర్ కేవలం ఉత్సవ విగ్రహమని జగన్నాటక సూత్రధారి మున్సిపల్ నిధులు కాజేచేసే పందికొక్కు ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డినేనన్నారు. నరసరావుపేలో గోపిరెడ్డి మద్యం, ఇసుక, గుట్కా, మట్కా, మైనింగ్, మట్టి,గుండా మాఫియాలతో వేల కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. రెండు సంవత్సరాలుగా గోపిరెడ్డి అరాచకాలపై స్పందనలో ఫిర్యాదు చేస్తున్న ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని వాపోయారు. నరసరావుపేట నుండి గోపిరెడ్డి మాఫియాను తరిమికొట్టి ప్రభుత్వ ఆస్తులను,ప్రజల ఆస్తులు రక్షించాలంటే 2024లో గోపిరెడ్డిని ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు దాసరి నరసింహారావు, మాబు, మొహమ్మద్ రఫీ, నాగుర్, కొర్నేపాటి మధు, చల్లగుండ్ల హరికృష్ణ, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

# షర్మిలమ్మ పై విమర్శలు చేయడం ఆకాశం మీద ఉమ్మేయడమే

### నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎం.రాధాకృష్ణ

చిలకలూరిపేట, మేజర్‌న్యూస్:

రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు రాజన్న బిడ్డ షర్మిలమ్మను విమర్శించే చేసే అర్హత రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డికి లేదని రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎం రాధాకృష్ణ అన్నారు. .ఎదుటి వారిని విమర్శించే ముందు ఒక్కసారి ఆత్మ విమర్శ చేసుకొని ముందు తమ .తప్పులను సరిదిద్దుకోమని చెప్పిన రామకృష్ణ పరమహంస మాటలు సజ్జల రామకృష్ణ జ్ఞాపకం చేసుకోవాలని రాధాకృష్ణ సూచించారు. ఇంటిపేరు మార్చమని షర్మిలమ్మకు సలహా ఇచ్చేముందు మా ప్రియతమ నాయకుడు కాంగ్రెస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైయస్సార్ పేరు మా పార్టీ పేరైన కాంగ్రెస్ రెండింటిని తొలగించి సొంత పేరుతో పార్టీ పెట్టుకుని అప్పుడు మాత్రమే షర్మిలమ్మ ఇంటిపేరు మార్చుకోమని సూచించే అర్హత సజ్జల రామకృష్ణారెడ్డి తో పాటు వై ఎస్ ఆర్ సిపి నాయకులకు ఉంటుందని రాధాకృష్ణ అన్నారు. షర్మిలమ్మ రాష్ట్రంలో కాలు పెట్టగానే వైసీపీ నాయకుల వెన్నులో వణుకు పుట్టడం చూస్తుంటే షర్మిలమ్మ సారథ్యంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించబోతుందని అర్థమవుతుందని అన్నారు. మణిపూర్ రాష్ట్రంలో రెండువేల చర్చిలను ధ్వంసం చేసి 60 వేల మంది క్రైస్తవులను నిరాశ్రయులను చేసి అనేకమంది క్రైస్తవ మహిళలను నగ్నంగా ఊరేగించి హత్య చేసినప్పటికీ ఖండించడం కాదు కనీసం ప్రశ్నించడం సాటి క్రైస్తవుడిగా జగన్మోహన్ రెడ్డి బాధ్యత కాదా అని ప్రశ్నించడంలో తప్పేమిటో చెప్పాలని అన్నారు. రాజశేఖర్ రెడ్డి వారసుడి నని చెప్పుకునే జగన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆశయాలకు



వ్యతిరేకంగా భారతీయ జనతా పార్టీతో కుమ్మక్కవడాన్ని ప్రశ్నించడంలో తప్పేమిటో అర్థం కావడం లేదన్నారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలు బిజెపిని తిరస్కరిస్తే తిరస్కరించిన పార్టీకి గంపగుత్తగా ఓట్లు వేసి వారి అక్రమ అరాచక పాలనకు వత్తాసు పలుకుతున్న వైసిపి టిడిపి పార్టీలను ప్రజల పక్షాన ప్రశ్నించడంలో పొరపాటు ఏమిటో చెప్పాలని ప్రశ్నించారు. షర్మిలమ్మను విమర్శించడం అంటే రాజశేఖర్ రెడ్డిని విమర్శించటమేనని వైకాపా నాయకులు గుర్తుంచుకోవాలని లేకపోతే కాంగ్రెస్ పార్టీ నుంచి ప్రతిఘటన ఎదుర్కోవాల్సి వస్తుందని రాధాకృష్ణ హెచ్చరించారు.